# Inauguration of BSL-2 Laboratory Services for Conducting Real Time PCR for Covid-19

## ఎయిమ్స్‌లో అత్యున్నత ప్రమాణాలతో పరిశోధన

(మొదటి పేజీ తరువాయి)

వేరియంట్ విశ్వేశలను అందించనున్నట్లు తెలిపారు. రోజుకు 500 సిరాం ఎలక్ట్రోలైట్ పరీక్షలను కేవలం 15 నిమిషాల టాట్‌తో అమలు చేయడం జరుగుతుందన్నారు. రోగుల సంరక్షణ పరిశోధన కోసం ఎప్పటికప్పుడు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ట్రయల్ బ్లేజింగ్, ఎపి జెనటిక్స్ ల్యాబ్ సెల్ కల్చర్ ల్యాబ్, ఐఇఎం, ప్రొటోమిక్స్ ల్యాబ్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు ఎంవిజి మెడికల్ కళాశాల, మెడిసిన్ విభాగం ప్రొఫెసర్, హెచ్ఓడి డా॥వసంత కామత్, నిమ్స్ డైరెక్టర్ కందగట్ల మనోహర్, డా॥నీరజ్ అగర్వాల్, కల్నల్ ఎస్‌పి.అనంతరావు తదితరులున్నారు.

### ఎయిమ్స్‌లో మాలిక్యూలార్ ల్యాబ్ ప్రారంభం..

బీబీనగర్ ఎయిమ్స్‌లో శుక్రవారం మాలిక్యూలార్ ల్యాబ్‌ను ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటియా మాట్లాడుతూ కోవిడ్-19 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆర్‌టి-పిసిఆర్ ల్యాబ్ అవసరం ఎంతైనా ఉందని భావించి ఎయిమ్స్‌లో ఆర్‌టి-పిసిఆర్ ల్యాబ్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆర్‌టి-పిసిఆర్ పరీక్ష కోవిడ్-19 నిర్ధారణను అత్యంత ఖచ్చితమైన ఫలితాలను అందిస్తుందని, సమీప ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా॥నీరజ్ అగర్వాల్, డా॥సుబ్బయ్య శల్ముకం, బెంగుళూరు ఎంవిజి మెడికల్ కళాశాల, మెడిసిన్ విభాగం ప్రొఫెసర్, హెచ్ఓడి డా॥వసంత కామత్, మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డా॥రాహుల్ నారంగ్, మైక్రో బయాలజీ అదనపు ప్రొఫెసర్ డా॥లక్ష్మీ జ్యోతిలు పాల్గొన్నారు.